ప్రజాశక్తి

Vol. 2, no. 27

(Jan. 30, 1947)

బెజవాడ, 1947

Record no. 683

Prajāśakti

Vol. 2, no. 27

(Jan. 30, 1947)

Bejavāḍa, 1947

Record no. 683

Regd. No. 4486 · 6 పేజీలు అణా

ప్రజాశక్తి

కమ్యూనిస్టు దిన పత్రిక

సంపుటి 2] బెజవాడ 30—1—47 గురువారం [సంచిక 27

కాంగ్రెస్ సోషలిస్టుపార్టీ నాయకుని నిరాహార దీక్ష

త్రిచూర్, జనవరి 28

కొచిన్ స్టేటు కాంగ్రెసు సోషలిస్టు నాయకుడు మథాయ్ మంజూరన్‌పై అక్షేపణీయమైన ఉపన్యాస మిచ్చాడనే నేరంమీద 6 నెలలు జైలుశిక్ష విధించబడింది. అచట కొన్ని ప్రాథమిక కోర్కెలనే జైలు అధికారులు తిరస్కరించినందున నిరాహారదీక్ష బూనారు. స్టేటు కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ కార్యదర్శి వెంటనే చర్య తీసుకొనమని ప్రధానమంత్రికి తంతి నిచ్చారు.

జమీందారీ బిల్లు చర్చ 30 వ తేదీననే

మద్రాసు, జనవరి 28

మద్రాసు లెజిస్లేటివ్ కౌన్సిలు జనవరి 31 వ ప్రారంభం కానున్నది. రాష్ట్రంలో జమీందారీవిధానం రద్దుకు గురించిన ప్రభుత్వ తీర్మానం అరోజునే కౌన్సిలు ఆమోదం కొరకు ప్రవేశ పెట్టబడుతుంది.

కేంద్ర కమ్యూనిస్టుపార్టీ కార్యాలయంపై రెండవమారు పోలీసుల దాడి

కామ్రేడ్ అధికారి అరెస్టు జామీనుపై విడుదల

బొంబాయి, జనవరి 28

నేడు బొంబాయిలోని అఖిలభారత కమ్యూనిస్టుపార్టీ కేంద్ర కార్యాలయంమీదనూ, పార్టీ పత్రిక 'పీపుల్సు ఏజ్' ముద్రించబడే 'న్యూఏజ్' ముద్రణాలయంమీదను పోలీసులు రెండవపర్యాయం దాడిచేసి సోదాలు జరిపారు. 'పీపుల్సు ఏజ్' పత్రిక ప్రతులు కొన్నింటిని స్వాధీనపరచుకొని పత్రికా సంపాదకులు కామ్రేడ్ గంగాధర అధికారిని, డి. యస్. వాతంగ్డే (న్యూ ఏజ్ ప్రెస్ మాజీ ముద్రాపకుడు) గార్లను అరెస్టుచేసి బెయిలుమీద విడిచిపెట్టారు.

ఈ నెల 14 వ తేదీన మొట్టమొదటి పర్యాయం పోలీసులు కమ్యూనిస్టుపార్టీ ఆఫీసులపై దాడి చేయడమూ, నెహ్రూ ఆ విషయమై తనకేమీ తెలియదని ప్రకటించడం పాఠకు లందరూ ఎరుగుదురు.

కమ్యూనిస్టుల ఇళ్లపై పోలీసు దాడులు

అమరావతి జిల్లా, చందూర్ తాలూకాలోని కుర్హా గ్రామంమీద పోలీసులు ఈ నెల 26వ తేదీన దాడిచేసి ఇద్దరు కమ్యూనిస్టుల ఇండ్లను సోదా చేసారు.

మైమన్ సింగ్‌లో 5 గురి అరెస్టు

(మా విలేఖరి)

మైమన్సింగ్, జనవరి 26

నేడు పోలీసులు మైమన్సింగ్‌లో కమ్యూనిస్టుపార్టీ ఆఫీసులమీద, కమ్యూనిస్టుల ఇళ్ళ మీద విశృంఖలంగా దాడి జరిపి 5గురు కామ్రేడ్సును అరెస్టు చేశారు. మొత్తం 23 ప్రదేశాలలో సోదాలు జరిగినాయి. దేవేష్ రాయ్, లాల్‌మియా, రామయ్య, సుబోధ రాయ్, రవీంద్ర అనేవారిని అరెస్టు చేసారు. వీరుగాక మరి 32 మందిమీద వారంట్లు పుచ్చుకొని పోలీసులు తిరుగుతున్నారు.

హిందూ-ముస్లిం కలహాలను అణచడాని కంటూ ఈమధ్యనే బెంగాల్ ప్రభుత్వము ఒక ఆర్డినెన్సు ప్రకటించింది. ఈ సోదాలు అరెస్టులు ఆ ఆర్డినెన్సు క్రింద జరపబడినట్లు తెలుస్తూంది.

జనవరి 22న మైమన్సిగ్ విద్యార్థులు హిందూ - ముస్లిం ప్రజా సామాన్యమూ, సమ్మిళితంగా కలకత్తా కాల్పులకు నిరసనగా హర్తాళ్, పూరేగింపు జరిపారు. పోలీసులు ప్రజలపై కాల్చి చాల మందిని అరెస్టుచేసి కల్లోలం కలిగించారు. దానిమీద ప్రజలు కోపోద్రేకంతో మైమన్సింగ్‌లోని ప్రభుత్వ కార్యాలయాలన్నింటిమీద దాడిచేసి తగుల బెట్టి వేశారు. నేడు బెంగాల్ ప్రభుత్వం అసలు కల్లోలాలకు కారకులయినే పోలీసు అఫీసర్లను శిక్షించడానికి బదులు ప్రజా ఐక్యతను, వుద్యమాలను విఛ్ఛిన్నం చేయడానికై తన దాడిని ప్రప్రథమంలో కమ్యూనిస్టు పార్టీపై తిప్పింది.

పంజాబ్ లీగ్ నాయకుల అరెస్టు

ఎక్కడికో తీసుకపోయారు

లాహోరు, జనవరి 28

అర్ధరాత్రి అనంతరం పంజాబ్ పోలీసులు లీగ్ ప్రధాన నాయకు లందరినీ అరెస్టుచేసి ఎక్కడికో తీసుకుపోయారు. ఎందరిని అరెస్టు చేశారో, ఎక్కడికి తీసుకువెళ్ళారో ఏమీ తెలియటంలేదు. ఫిరోజ్‌ఖాన్‌నూన్, ముంతాజ్ దౌల్తానా, మియా ఇఫ్తికారుద్దీన్, మియా అమీరుద్దీన్, బీగం షానవాజ్ మొదలగువా రందరూ అరెస్టు చేయబడ్డారు.

పంజాబు ఆర్డినెన్సు రద్దు అయ్యేవరకూ సత్యాగ్రహం సాగించవలసిందేనని పంజాబ్ ముస్లింలీగ్ నాయకులు నిన్నను నిర్ణయం చేశారు. ఆ నిర్ణయాన్ననుసరించి చాలమంది అరెస్టయ్యారుకూడా.

ఈ సందర్భంలోనే నాయకులు అరెస్టు చేయబడినట్లు తెలుస్తూంది.

పంజాబు ప్రభుత్వం ప్రజల వొత్తిడికి తాళలేక ముస్లిం నేషనల్ గార్డును, రాష్ట్రీయ స్వయంసేవా సంఘాలమీద పెట్టిన నిషేధాన్ని రద్దుచేసింది. కాని, మతోద్రేకాలను నిరోధించడంనెపంతో మీటింగులు, ఊరేగింపులు, పత్రికా స్వాతంత్ర్యం మొదలగు పౌరసత్వహక్కులన్నింటినీ నిషేధిస్తూచేసిన ఆర్డినెన్సును రద్దుచేయలేదు. రాష్ట్రంలో మతావేశాలను అదుపులో వుంచడానికై ఈ నిషేధాలు వుండితీరాలంటూ ఖిజర్‌హయత్‌ఖాన్, భీమసేనసాచార్ (ఒకమంత్రి)లు ప్రచారం చేస్తున్నారు.

పంజాబు పత్రికలకు ఆర్డినెన్సు వాగ్బంధం

లాహోరు, జనవరి 28

లాహోరునుండి వచ్చే పత్రికల ముద్రాపకులకు, సంపాదకులకు పంజాబు ప్రభుత్వం ఈదిగువ సందేశం పంపించింది:

"పంజాబు సేఫ్టీ ఆర్డినెన్సులో ఏభాగాన్నైనాసరే ఉండిస్తూ చేసే ఆందోళనకు సంబంధించిన వార్తలు, వ్యాఖ్యలు 15 రోజుల వరకూ మీరు ప్రకటించకూడదు."

పంజాబు గజట్ అనే రావల్పిండిలోని వార పత్రికకుకూడ ఇట్టి ఆజ్ఞలే అందజేయబడ్డాయి.

ఈ ఆజ్ఞలను నిరసిస్తూ అసమ్మతిగా ఈ 15 రోజులూ ప్రకటనను, నిలిపివేయడానికై 4 ముస్లింలీగ్ పత్రికలు నిర్ణయించుకొన్నాయి.

ఆర్డినెన్సును ధిక్కరిస్తూ పంజాబు అంతటా లీగ్ తీవ్రమైన ఆందోళన జరుపుతూంది. పందలకొలదిమంది అరెస్టు చేయబడుతున్నారు.

జెండా పెట్టినందుకు విద్యార్థులపై జరిమానా

3 వేల మంది విద్యార్థులసమ్మె

అలహాబాద్, జనవరి 28

అలహాబాద్ యూనివర్శిటీ సెనేట్ భవనం మీద స్వాతంత్ర్యదినోత్సవంనాడు కాంగ్రెస్ జండాను పెట్టినందుకై విశ్వవిద్యాలయాధికారులు యూనివర్శిటీ యూనియనుకు 300 రూపాయలు జరిమానా విధించారు. అధికారుల ఈ నిరంకుశచర్యను ఖండిస్తూ యూనివర్శిటీకి చెందిన 3 వేలమంది విద్యార్థులు సమ్మె ప్రారంభించారు.

అరెస్టులు

రామనాద్ జిల్లాలోని రైతు నాయకులైన కామ్రేడ్ లింగనాదన్ (విరుధ్‌నగర్) అరుణా చలన్ తేవర్ (వాత్రప్) లను 27 వ తేదీని కొత్తఆర్డినెన్సు ప్రకారం అరెస్టుచేసి రాయవేలూరుజైలుకు తీసుకొనిపోయారు.

ఢాకా ఆర్డినెన్సును చట్టం చేసే యత్నం

కలకత్తా, జనవరి 28

అక్టోబరు నెలలో ఢాకా జిల్లాలో వచ్చిన కల్లోలాలను అణచడం పేరుతో ప్రకటించబడిన ఢాకా సెక్యూరిటీ ఆర్డినెన్సును ప్రజా ఉద్యమాలపై ఉపయోగించేటందుకై శాశ్వతంగా చట్ట రూపంలో తయారు చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి.

ఈ ఆర్డినెన్సు అధికారంతోనే ఈ నెల 22 వ తేదీన కలకత్తా విద్యార్థులపై కాల్పులను నిరసిస్తూ మైమన్సింగులో హిందూ-ముస్లిం విద్యార్థులుచేసిన ఐక్యప్రదర్శనాలను పోలీసులు అడ్డగించారు. తుపాకులు కాల్చారు.

మద్రాసు ఆర్డినెన్సుకు కాంగ్రెసువాదుల అసమ్మతి

ప్రధానికి వైద్యనాథయ్యరు తంతి

మదుర, జనవరి 27

మద్రాసు ప్రభుత్వం ఇటీవల జారీచేసిన 'ప్రజాశాంతిరక్షణ ఆర్డినెన్సుకు' తమిళనాడు ప్రముఖ కాంగ్రెసునాయకులు శ్రీ ఎ. వైద్యనాథ అయ్యర్ యమ్. యల్. ఎ. గారు తమ తీవ్ర అసమ్మతిని తెలియజేసినట్లు తెలుస్తూ ఉంది.

ఈ సందర్భంలో ఈ నిరంకుశ ఆర్డినెన్సును ప్రభుత్వం వెంటనేఉపసంహరించుకోని పక్షంలో తాను మద్రాసు శాసనసభా సభ్యత్వానికి రాజీనామా నియ్య నిశ్చయించినట్లు తెలుపుతూ మద్రాసు ప్రధానికి తంతి నిచ్చినట్లుగాకూడా తెలుస్తూ ఉంది.

ఈ నిరసనకు ప్రధాని ప్రకాశంగారు రాబోయే పార్టీసమావేశంలో ఈ విషయాన్ని గురించి పూర్తిచర్చకు అవకాశం యివ్వబడుతుందనియూ అప్పటివరకు రాజీనామా విషయం తలపెట్టవలదని కోరారని తెలుస్తూ ఉంది.

సి. రాజగోపాలాచారిగారుకూడా ఈ ఆర్డినెన్సునట్ల తన తీవ్రఅసమ్మతిని తెలియజేస్తూ ప్రధాని ప్రకాశంగారికి తంతి విచ్చారని తెలుస్తోంది.

(ఇండియన్ ఎక్స్‌ప్రెస్‌నుండి)

పశ్చిమ గోదావరిజిల్లా కాంగ్రెసు నాయకుల ఖండన

ఆకివీడు, జనవరి 2[illegible]

పశ్చిమ గోదావరిజిల్లా ఆకివీడునుండి శ్రీ దొంతర సుబ్బారావు (పట్టణ కాంగ్రెసు కమిటీ కార్యదర్శి) గోకరాజు సూర్యనారాయణరాజు (తాలూకా కాంగ్రెసు సభ్యులు) కాగిత శ్రీరాములు (భీమవరం తాలూకా కాంగ్రెసుకమిటీ సభ్యులు) మొదా కులం[illegible]

(మిగతా 8 వ పేజీలో)

బ్రిటిష్ వాళ్ళతో బేరమాడబోయి బర్మా నాయకులు టోకరాపడ్డారు

అధికారాలులేని తాత్కాలిక ప్రభుత్వం అంతిమాధికారంలేని రాజ్యాంగసభ

ఏడాదిలో స్వాతంత్ర్యంమాట ఎక్కడాలేదు

లండన్, జనవరి 28

నేడు లార్డ్సు సభలో బర్మామంత్రి పెథిక్ లారెన్సు బర్మా స్వపరిపాలనపై లండన్‌లో జరిగిన చర్చల ఫలితాలను వివరించాడు.

ఆచర్చాఫలితాలు 'వైట్ పేపరు' రూపంలో నేడు పార్లమెంటుముందు పెట్టబడింది.

ఈ వైట్ పేపరు ప్రకారం బ్రిటిష్-బర్మా ప్రభుత్వ ప్రతినిధులు అంగీకరించి సంతకాలు పెట్టిన అంశాలు ఇవి:

(1) బర్మా శాసనసభకు గాక రాజ్యాంగ సభకే ప్రతినిధుల నెన్నుకోవడం జరుగుతుంది. ఈ ఎన్నికలు 1935 నాటి ఎన్నికల పద్ధతి ననుసరించి జరుగుతుంది. ఎన్నికలు ఏప్రిలు నెలలో జరుగుతాయి. (21 ఏళ్లుగలవారంతా వోటర్లు అనేది దీనితో ఎగిరిపోయింది.)

(2) మధ్యకాలంలో ప్రభుత్వం పూర్వం అమలులోవున్న శాసనాలప్రకారమే జరుగుతుంది.

(3) మధ్యకాలంలో శాసనసభ (1935 చట్టప్రకారం నిర్ణయించబడింది) సభ్యుల సంఖ్య 50 మంది నూటికి పెంచబడుతుంది.

రాజ్యాంగసభ ఎన్నికలు అయిన తర్వాత గవర్నరు వారిలోంచి 150 మంది సభ్యులను ఏరి శాసనసభకు నామినేట్ చేస్తాడు.

తాత్కాలిక ప్రభుత్వం

(4) మధ్యకాలీన ప్రభుత్వంగా ఇప్పుడున్న బర్మాగవర్నరు కార్యవర్గమే మార్పు చెందుతుంది. భారతదేశంలో తాత్కాలిక ప్రభుత్వం మాదిరిగానే పనిచేస్తుంది. (లండన్ చర్చలలో పాల్గొనడానికి వెడుతూ జనరల్ అంగ్‌సాన్ భారతదేశంలోని తాత్కాలిక ప్రభుత్వంలాంటి దానిని అంగీకరించలేనన్నాడు.)

అధికారి గవర్నరు ప్రభుత్వంతో వ్యవహరించి నట్లే ఈ కార్యవర్గంతో సంప్రదించడం, వారి సలహాలు తీసుకోవడం వుంటుంది.

బర్మా ప్రభుత్వం ఆర్థిక స్వాతంత్ర్యం కలిగివుండాలనే సిద్ధాంతం అంగీకరించబడింది.

(5) విదేశవ్యవహారాలు: బర్మా ప్రభుత్వం తరఫున ఇంగ్లండులో హైకమీషనరు వుంటాడు. ఇతర దేశాలతో వేటితోనన్నా బర్మా రాజకీయ సంబంధాలు పెట్టుకో దలచితే బ్రిటిష్ ప్రభుత్వమే ఏర్పాటు చేస్తుంది.

(6) బర్మా రాజ్యాంగం వ్యవస్థీకరించబడగానే అంతర్జాతీయ సంస్థలలో బర్మాకు స్థానం దొరకడానికై బ్రిటిష్ ప్రభుత్వం తోడ్పడుతుంది.

(7) బర్మాలోని బ్రిటిష్‌సేనలన్నీ బ్రిటిష్ ప్రభుత్వం చేతిలోనే వుంటాయి. బర్మాలోని సేనల సైన్యాధిపతి కొంత కాలంవరకూ 'సౌత్ ఈస్ట్ ఏషియాలాండ్ ఫోర్సెస్' అధినంలోనేవుంటాడు.

సరిహద్దుప్రాంతాలు: సరిహద్దుప్రాంతాల ప్రజలు యిష్టపడితే వారిని బర్మా ప్రభుత్వం చేతిలో వుంచుతారు.

ఆ ప్రజల అభీష్టం తెలుసుకునేందుకు ఫిబ్రవరి 7 న పాంగ్‌లాంగ్ అనేచోట జరి[illegible] సమావేశంలోగాని, మరొక ప్రత్యేక స[illegible] కూర్చడంగాని జరుగుతుంది. ఆ సభ[illegible] నిర్ణయించవలసినది యిది:

సరిహద్దు ప్రజలు బర్మా ప్రభుత్వంతో (మధ్య కాలీన ప్రభుత్వంతో) ఏమాది[illegible] సంబంధం కలిగి వుండాలనుకుంటున్నారో నిర్ణయించబడుతుంది.

(క) గవర్నరుకు సరిహద్దు సమస్యలపై సలహాల నిచ్చేటందుకై చిన్న కమిటీ[illegible] నియమించవచ్చు. కార్యవర్గానికి, వారి[illegible] మధ్య గవర్నరు లైజాన్ నడుపుతాడు.

(ఖ) లేక సరిహద్దు సమస్యలపై స[illegible] హద్దు ప్రతినిధిని గవర్నరు కార్యవర్గంలో[illegible] నియోగించడం, మొదలయినవివారు అవసర[illegible] నిర్ణయిస్తారు.

(గ) బర్మా రాజ్యాంగం ఏర్పరచడానికై రాజ్యాంగసభ సరిహద్దు ప్రజలు చేరేందుకు తగిన నిర్ణయాలను చేయడానికి ఒక కమిటీ[illegible] వేస్తారు. ఆ కమిటీలో సగంమంది గవర్నరు[illegible] కార్యవర్గం నియమించిన మంత్రులుంటారు. మిగిలిన సగంమంది సరిహద్దు ప్రజలతో సంప్రదించి బర్మా గవర్నరు నియమిస్తాడు. దానికి అధ్యక్షుడుగా బర్మాకుచెందని పైవారి[illegible] వేస్తారు. ఈ సంఘంవారు రాజ్యాంగస[illegible] సమావేశానికి ముందుగనే తమ రిపోర్టును గవర్నరుకు అందచెయ్యాలి.

ఈ పత్రంమీద బ్రిటిష్‌ప్రభుత్వం తరపున క్లెమెంట్ అట్లీ (ప్రధాని), బర్మా ప్రతినిధులలో అధిక సంఖ్యాకుల తరపున యు, అంగ్‌సాన్‌లు సంతకం పెట్టారు.

థాకిన్ బాసీన్, యు సాలు ఈ నిర్ణయాలను అంగీకరించలేదు. సంతకం పెట్టలేదు.

గవర్నర్ నిరంకుశ ఆర్డినెన్సు ప్రజా ఉద్యమాలన్నిటినీ దెబ్బ గొడుతుంది

బెజవాడ, జనవరి 28

మనరాష్ట్రంలో "శాంతిని కాపాడేందుకని" ఈ నెల 28 వ తేదీన మద్రాసు గవర్నర్ ఒక ఆర్డినెన్సు ప్రకటించారు. కాంగ్రెసు మంత్రివర్గమే ఈ ఆర్డినెన్సును ప్రకటించ వలసిందని గవర్నర్‌ను కోరినట్లు "ఇండియన్ ఎక్స్‌ప్రెస్" వ్రాసింది. ప్రధాని ప్రకాశంగారు దీనికి తాము బాధ్యత వహిస్తూ ఒక చిన్న ప్రకటన చేశారు.

ఈ ఆర్డినెన్సును వివరించుతూ 28 వ తేదీన గెజట్‌లో ఒక ప్రకటన జరిగింది. ఈ ఆర్డినెన్సుగల నిరంకుశాధికారాలను క్రింద వివరించుతాను. కాంగ్రెసు మంత్రివర్గం ఈ ఆర్డినెన్సునుగాని, దీనిలాంటి చట్టాన్నిగాని చేయవచ్చునా అనేది ప్రజలే వనిర్ణయిస్తారు.

[illegible]

స్వాతంత్ర్య ఉద్యమాన్ని చీల్చి దెబ్బగొట్టే యత్నమే ఇది

పోలీసుల విచ్చలవిడి రాజ్యానికి అవకాశం కల్పించే ఆర్డినెన్సును ఉపసంహరింపజేయాలి

కామ్రేడ్ పిల్లలమర్రి వెంకటేశ్వర్లు యం. యల్. ఎ.

విచారణలేకుండా జైలు నిర్బంధాలు

ఈ ఆర్డినెన్సు ననుసరించి, ఏవ్యక్తినైనా విచారణలేకుండా జైలులో పెట్టవచ్చు. కొన్ని ప్రాంతాలనుండి బయటకు వెళ్ళగొట్టవచ్చు. (ఎక్స్టర్న్‌మెంట్) ఏఒకపట్టణంలోనో పల్లెలోనో నివసించవలసిందని (ఇంటర్న్‌మెంటు) జారీచేయవచ్చు. [illegible]

సెక్యూరిటీ పేరిట

[illegible] ప్రస్తుతం ప్రయోగించే 107, 108, 145 మొదలగు సెక్యూరిటీ సెక్షన్లన్నీ ఈఆర్డినెన్సులో క్రోడీకరించబడ్డాయి. [illegible]

ఆస్తి స్వాధీనం

[illegible]

సమిష్టి జుల్మానాలు

[illegible] గత 1942 వంఘటనలు విదితం చేస్తున్నాయి.

[illegible]

మీటింగులు - ఊరేగింపుల నిషేధం

మీటింగులు, ఊరేగింపులు, ప్రదర్శనాలు, డ్రిల్లు, క్యాంపులు మొదలయినవి [illegible]

కార్మికులపై కత్తి

[illegible]

పత్రికలపైదాడి

[illegible]

చరాస్తులు ప్రభుత్వ స్వాధీనం

[illegible]

ప్రజలు ప్రభుత్వోద్యోగస్తుల గులాములుగా పనిచెయ్యాలి

[illegible]

మరపురాని దినం

జనవరి 23 వ తేదీ జనవరి 26 తేదీ లాగానే మరచిపోరానిదే: అయితే 26 వ తేదీన పరిపూర్ణ స్వతంత్రత ఆశించిన పౌరసత్వపు హక్కులకోసం, సంపూర్ణ స్వతంత్రత కోసం ప్రతిజ్ఞ తీసుకుంటాం. కాని, 1947 జనవరి 23 వ తేదీ పౌరసత్వ హక్కులను [illegible]

[illegible]

విజ్ఞప్తి

కాంగ్రెస్‌వాదులు. ఈ దారుణమైన ఆర్డినెన్సుకూ తమకూ సంబంధంలేదని ప్రకటించాలని కోరాలి. ఈ ఆర్డినెన్సు చట్టం కాకుండా ఒత్తిడి తేవాలి. ప్రజలంతా, తమ నిరసన తెలియజేసి పౌరసత్వ హక్కులను కాపాడాలి. మన ప్రాంతానికి, నెల్లూరు పెలి [illegible] విజ్ఞప్తులు పంపండి. ప్రతిష్ఠ కాపాడండి.

ప్రజాసేవకులపై నిర్బంధాలు

అక్రమమని ఆంధ్రప్రముఖుల ఖండన

పగబట్టి కక్ష సాధించడమా?

గుమ్మిడివల సుబ్బారావుగారి ఖండన

బెజవాడ, జనవరి 24

ఆంధ్ర స్వరాజ్యపార్టీ అధ్యక్షుడు శ్రీ గుమ్మిడివల సుబ్బారావుగారు యీ విధంగా ప్రకటించుచున్నారు.

మద్రాసు ప్రభుత్వం జారీచేసిన ఆర్డినెన్సు రాష్ట్రములో ప్రస్తుతం ఉంటిన పరిస్థితులను బట్టి చూస్తే చాల అక్రమముగానూ, అన్యాయంగానూ, అనవసరంగానూ కనబడుతూ ఉంది. క్రిందటి ఎన్నికలలో కాంగ్రెసుపార్టీకి పోటీచేసిన ముఖ్య పార్టీయైన కమ్యూనిస్టు పార్టీమీద ఈఆర్డినెన్సు ప్రయోగించడం చూస్తే ఇది పగబట్టి కక్షసాధించడమా అన్నట్లుంది. [illegible]

కాంగ్రెసు శాసన సభ్యులు శ్రీ మంతెన వెంకట్రాజుగారి ఖండన

తెనాలి, జనవరి 25

ప్రభుత్వం అమలుజరిపిన ప్రజారక్షణ చట్టం ప్రజల ప్రాథమిక హక్కులకు భంగకరమైనదని శాసనసభా సభ్యులు శ్రీ మంతెన వెంకట్రాజుగారు ప్రకటిస్తున్నారు. ఈ చట్టమును వెంటనే ఉపసంహరించాలనీ, [illegible]

జిల్లా కాంగ్రెసు సభ్యుని ఖండన

భీమవరం, జనవరి 25

పశ్చిమగోదావరిజిల్లా చేనేత పారిశ్రామిక సంఘ కార్యవర్గ సభ్యులు, జిల్లా కాంగ్రెసు సభ్యులు అయిన శ్రీ చల్లా బలిశివయ్యగారు యిలా ప్రకటించుచున్నారు:

[illegible]

సామ్రాజ్యవాదుల కుట్రకిది నాంది

వీరేశలింగరావుగారి ఖండన

బందరు, జనవరి 24

[illegible]

బెజవాడ తాలూకా కాంగ్రెసు కమిటీ సభ్యులు కోనేరు మధుసూదనరావుగారి ప్రకటన

[illegible]

జాతీయ ప్రభుత్వం చేయవలసినది కాదు

నంబూరి శ్రీనివాసరావు ప్రకటన

ఆంధ్రరాష్ట్ర వ్యవసాయ కూలీసంఘ నాయకులు శ్రీనంబూరి శ్రీనివాసరావుగారు యిలా వ్రాస్తున్నారు:

[illegible]

కష్టజీవుల పార్టీని నిర్బంధశాసనాలు అణచలేవు

బెజవాడ, జనవరి 27

[illegible]

విశాఖజిల్లా రైతునాయకుని ఖండన

దు॥ విశాఖజిల్లా రైతుసంఘ అధ్యక్షులు [illegible] గోవిందరావుగారు ఈ దిగువ ప్రకటన చేస్తున్నారు.

[illegible]

ఆంధ్రరాష్ట్ర వ్యవసాయకూలీ నాయకుని ఖండన

తణుకు, జనవరి 25

[illegible]

బ్రిటిష్ ఆర్డినెన్సులు కాంగ్రెసుకు శరణ్యంకారాదు

తెలుగుపత్రికల తీవ్ర విమర్శ

కృష్ణాపత్రిక

దేశంలో శాంతి భద్రతలు కాపాడేందుకు నిరంకుశులైన బ్రిటిష్ [illegible] ఆర్డినెన్సులను ఆశ్రయించారంటే ఆశ్చర్య పడవలసిన పని లేదుగాని, ప్రజా ప్రతినిధులైన కాంగ్రెసు మంత్రులకుకూడా అదే శరణ్యం కావలని వచ్చిందంటే దేశీయులలోనే ఎక్కడ ఏదో గొప్పలోపం ఉందని చెప్పకతప్పదు.

[illegible]

కమ్యూనిస్టుల అరెస్టు చాలా శోచనీయం

"ప్రజాబంధు" సంపాదకీయం

[illegible]

రాష్ట్ర ప్రభుత్వాలు సరైన సంజాయిషీ యివ్వాలి

"మీజాన్" సంపాదకీయం

[illegible]

పౌరసత్వ హక్కులకు అమావాస్యా?

"వందేమాతరం" సంపాదకీయం

[illegible] (వందేమాతరం 28-1-47)

ప్రజాశక్తి చందా వివరాలు

సంవత్సరం చందా	రు. 24-0-0
అర్ధ సం॥ చందా	12-0-0
విడిపత్రిక	0-1-0
వారపత్రిక సం॥ చందా	9-0-0

భారత స్వాతంత్ర్యోద్యమ ప్రవాహాన్ని నిరంకుశ నిర్బంధవిధానం అరికట్టలేదు

ఆంధ్రదేశంలో స్వాతంత్ర్య దినోత్సవ సందేశం

భారతస్వాతంత్ర్యోద్యమ ప్రవాహం, మొన్నటి స్వాతంత్ర్యదినోత్సవంనాడు పొంగులువారింది. సామ్రాజ్యవాదులగుండెలు ద్రవించిపోయేటట్లు, ఆంధ్రదేశమంతటా స్వాతంత్ర్య నినాదాలు ప్రతిధ్వనించాయి. మన ఉజ్జ్వల స్వాతంత్ర్యదీక్షకు అదొక బ్రహ్మాండమైన నిదర్శనం. మన స్వాతంత్ర్య సంగ్రామంలో ప్రాణాలను త్యాగంచేసిన మృతవీరులకు గర్వకారణం, భావిభారత సౌభాగ్యానికి అరుణప్రభాతం.

వందలాది పట్టణాలలో, గ్రామాలలో ఆంధ్రదేశమంతటా ఊరేగింపులూ మహాసభలూ జరిగాయి "నిర్బంధ విధానం నశించాలి. పోలీసుపెత్తనం పోవాలి." అని మానవకోటిని ఉరుముల్లా నినాదాలు ఆంధ్ర హృదయాల్లో మార్మ్రోగాయి. కాంగ్రెసుమంత్రుల పరిపాలనలో దీనజనసేవకులైన కమ్యూనిస్టు, కార్మిక, కర్షకనాయకులపై నేరారోపణగాని, విచారణగాని లేకుండా, కాలపరిమితిలేకుండా నిర్బంధించడం తప్పు తప్పు తప్పని వేనోళ్ళ అరిచారు. ఇది మన స్వాతంత్ర్యాదర్శానికి మహాపచారమని నొక్కి వక్కాణించారు. స్వాతంత్ర్య విపాసు లందరూ, కాంగ్రెసుమంత్రులు యీ తప్పుదారిని వదిలేటట్లు చేయాలని తీర్మానాలుచేశారు.

స్థలాభావంచేత స్వాతంత్ర్యోత్సవాలు జరిగిన ప్రదేశాల పేర్లుమాత్రమే యివ్వగల్గుతున్నాము. క్షమింపప్రార్థన.—సం.

కమ్యూనిస్టులపైదాడిని సహించరాదు

గుంటూరు కాంగ్రెసు ప్రముఖుని ఉద్ఘాటన

[illegible]

ప్రజా 'భక్షణచట్టం' రద్దుకావాలి

గుంటూరులో ప్రజాప్రదర్శనాలు

[illegible]

తూర్పుగోదావరిజిల్లా

కూర్మాపురం, జగ్గన్నపేట, పిఠాపురం, మండపేట, ఏటివ, రామచంద్రపురం, [illegible]

పశ్చిమగోదావరిజిల్లా

[illegible]

కృష్ణాజిల్లా

[illegible]

గుంటూరు జిల్లా

[illegible]

నెల్లూరు జిల్లా

[illegible]

అనంతపురం జిల్లా

అనంతపురం, కళ్యాణమర్గం, తరిమల.

విశాఖజిల్లా

వాల్తేరు, అనకాపల్లి, కంచరపాలెం. విశాఖపట్టణం.

చిత్తూరు జిల్లా

మదనపల్లి.

పరిపాలిస్తున్న దెవరు?- కాంగ్రెసా? పోలీసులా?

దుగ్గు, జనవరి 24

నిన్న సాయంత్రం 6 గంటలకు దాదాపు మంత్రి డి. వై. యస్. పి., సాయుధ రిజర్వు పోలీసులతో దుగ్గువచ్చి, యేకారణం చెప్పకుండా, వారంటులేకుండా స్థానిక కమ్యూనిస్టు పార్టీ ఆఫీసును, పాఠకసభ్యులయొక్కయు, యితరులయొక్కయు మొత్తం పది ఇండ్లను సోదాచేశారు. రిజర్వుపోలీసులు విద్యల విధిగా గ్రామమంతా చెలియతిరిగి, ఇండ్లలో వారందరి ప్రజలను భయపెట్టసాగారు.

కామ్రేడ్స్, చింతా వీరాజూ, మాదా నాగలింగం, చింతా సాంబమూర్తిగార్లను, సోదాలు పూర్తిఅగువరకు పోలీసు కిష్టడీలో వుంచి వెళ్ళిపోవునప్పుడు విడిచిపెట్టారు. ఇదంతా సాయంత్రం 7 గంటలకు పూర్తి అయింది. అయినారాత్రి 9 గంటలవరకు పూర్తిగా ఏరవ కోటలో లారీలు అని, కొంతమంది పోలీసులను గ్రామంలో గస్తీకి విడిచిపెట్టి, డి. వై. యస్. పి. సర్కిలు యిన్స్పెక్టరు వగైరాలు వెళ్ళిపోయారు.

పోలీసులకు కాంగ్రెసువాదుల సహకారము

[illegible]

చింతం దాసుగారి యిల్లు సోదా

నబ్‌ఇన్స్పెక్టరు కంట్లకావరం

[illegible]

సత్తెనపల్లిలో సోదాలు

[illegible]

అరెస్టయిన నాయకుల ఆగడాలు

చూడవచ్చిన కార్మికులపై దౌర్జన్యం

[illegible]

గుడూరులో మరల అరెస్టులు లాఠీచార్జి

[illegible]

50 పుస్తకాలు తీసుకపోయారు

[illegible]

తెనాలి ఆఫీసు సోదా అసమ్మతి ప్రదర్శనం

తెనాలి, జనవరి 25

[illegible]

కమ్యూనిస్టు నాయకులను విడుదలచేయాలి

లక్షలాది ఆంధ్ర ప్రజల ఆందోళన

ఏలూరు, జనవరి 25

గ్రామ కమ్యూనిస్టుపార్టీ, రైతుసంఘం, యువజన, మహిళాసంఘముల యాజమాన్య మున రాష్ట్రమంతటా ఒక్కసారిగ కారణం లేకుండా కమ్యూనిస్టునాయకులను, ప్రజాసేవకులను అరెస్టుచేయుటకు నిరసన తెలుపుతూ, చిన్న పెద్ద ఊరేగింపు జరుపబడినది. బహిరంగసభలో కొత్త ఆర్డినెన్సు—ప్రజాసేవకుల నిర్బంధాలు మన స్వాతంత్ర్యోద్యమానికి దెబ్బకొట్టటమేననీ, ప్రజామంత్రుల పాలనలోకూడ ప్రజలకివిన ప్రాథమిక హక్కులకుకూడ తావులేకుండా పోవడము విచారకరమనీ వుపన్యాసాలలో వివరించబడింది. వెంటనే రాష్ట్ర, కేంద్రప్రభుత్వాలు పౌరసత్వ హక్కులను కాపాడుటకు పూనుకోవాలని, నిర్బంధితుల విడుదల చెయ్యాలనీ తీర్మానించబడింది.

విడుదలచేసి, వెంటనే తాత్కాలిక ప్రభుత్వం పోలీసు ఆఫీసరుపై చర్యతీసుకోవాలని తీర్మానం ప్రవేశపెట్టినారు. తీర్మానం పండిట్ నెహ్రూకు. పటేలుకు పంపబడింది.

ఈమనిలో నిర్బంధ నిరసన

ఈమని, జనవరి 27

[illegible]

ఐ. యల్. టి. డి. కార్మికుల అసమ్మతి సమ్మె

చికలూరిపేట, జనవరి 25

[illegible]

మైకా కార్మికుల ఆందోళన

[illegible]

గ్రామసేవసమాజం ఖండన

[illegible]

ప్రజాసంస్థలపై దాడికి నిరసన

[illegible]

పార్టీఆఫీసులపై దాడులకు అసమ్మతి సభ

కంచెర్లపాలెం, జనవరి 26

తెనాలితాలూకా కంచెర్లపాలెంలో చుక్కపల్లి శంకరరావుగారి అధ్యక్షతను నిన్న బహిరంగసభ జరిగింది. సభలో చుక్కపల్లి నర్సయ్యగారు, బ్రిటిష్ సామ్రాజ్యవాదం, ప్రజామంత్రివర్గం తెరచాటున ప్రజా వుద్యమాలను దెబ్బకొట్టి, వలసదేశాలలో తన పెత్తనాన్ని నిలబెట్టుకొనేందుకు చేసే కుట్రలను బట్టబయలుచేశారు.

తెనాలి తాలూకాలో అసమ్మతి సభలు

[illegible]

హయాంలో పార్టీఆఫీసులపై దాడులను అరికట్టాలి, అరెస్టుకాబడిన నాయకులను విడుదల చేయాలి, పోలీసు వుద్యోగులను శిక్షించాలి, అండచేరితండ్రి, బట్టకావాలి" అని నినాదాలు చేశారు. సభలో కామ్రేడ్స్ నాగం [illegible]

వెంకటస్వామి, ఆచార్యులు (కా. రై. సంఘ కార్యదర్శి)మాట్లాడారు. సభకు 200 మంది హాజరయారు. పార్టీ ఆఫీసులపై దాడికి అసమ్మతిని తెలియజేస్తూ, ప్రకాశంమంత్రివర్గం, పౌరసత్వహక్కులపై దాడిని అరికట్టాలని [illegible]

పునాదిపాడు విద్యార్థుల అఖండ విజయం

కంకిపాడు, జనవరి 28

పునాదిపాడు స్కూలు విద్యార్థులు జనవరి 6 వ తేదీనుండి సమ్మెసాగించారు. హెడ్ మాస్టరు స్కూలుపైనుండి విద్యార్థులందరి దగ్గరా దురిశాస్త్రు ఇసుము తీర్చుకుంటానని చెప్పినమీదట విద్యార్థులందరూ 27న స్కూలుకు వెళ్ళారు.

చల్లపల్లి విద్యార్థుల నిరశన వ్రతం

చల్లపల్లి, జనవరి 27

చల్లపల్లిహైస్కూల్లో ఇప్పటికి 45 దినాలనుంచి సమ్మె సాగుతూంది. రాష్ట్రంలో అనేక స్కూళ్ళ హెడ్ మాస్టర్లు సమ్మెలతరువాత చీటీషన్ల పద్ధతిమాని విద్యార్థులను పరీక్షకు పంపించేరు. కాని చల్లపల్లి హెడ్ మాస్టరు మాత్రం తన మొండి పట్టును విడుచుటలేదు. సమ్మె ప్రస్తుతం అతిక్లిష్టదశకు వచ్చింది. విద్యార్థులు హెడ్‌మాస్టరుగారి యింటిముందు నిరాహారదీక్ష సాగిస్తున్నారు.

బీద విద్యార్థులకు భూరివిరాళం

మానికొండ, జనవరి 20

[illegible]

సదరు సహాయమునకు గ్రామస్థుల తరపున విద్యార్థుల తరపున నేను వారికి ధన్యవాదములర్పించుచున్నాను"

మొవ్వ చెంచుపున్నయ్య
కమిటీ సభ్యుడు.

అసమ్మతి తెలపండి

నిరంకుశ ఆర్డినెన్సును ఉపసంహరించుకోవాలనీ, దీనిని బిల్లుగా అసెంబ్లీలో ఆమోదించగూడదనీ, అరెస్టు చేసిన నాయకులను విడుదల చేయాలనీ కోరుతూ దేశవ్యాపితంగా ప్రజలూ, ప్రజాసంఘాల నాయకులూ ప్రముఖులూ ఆందోళన చేయాలి. ఇపుడవలంబించుతున్న నిర్బంధ విధానానికి అసమ్మతిని తెలియజేస్తూ ప్రధానమంత్రి ప్రకాశంగారు, ఫోర్ట్ సెంట్ జార్జి, మద్రాసుకు - జవహర్‌లాల్ నెహ్రూ, వల్లభాయి పటేల్‌గార్లు న్యూఢిల్లీకి - టెలిగ్రామ్‌లు పంపండి. మద్రాసు అసెంబ్లీలోని కాంగ్రెసు, లీగ్, ఇండిపెండెంటు కార్యదర్శులకు, స్పీకర్‌కు కూడ ఈ టెలిగ్రామ్‌ల కాపీలను పంపండి. — ఆంధ్రరాష్ట్ర కమ్యూనిస్టు కమిటీ.

పండిట్ నెహ్రూకు మద్రాసు కార్మికసంఘాల విజ్ఞప్తి

మద్రాసు, జనవరి 28

[illegible]

అఖిల భారత ట్రేడ్‌యూనియన్ కాంగ్రెస్ వార్షికోత్సవం

ఆంధ్రప్రతినిధులకు సూచన

బెజవాడ, జనవరి 27

[illegible]

విలపించుతున్నావ— తెలుగుతల్లీ నీవు?

సుంకర సత్యనారాయణ

విలపింతు వున్నావ। తెలుగుతల్లీ నీవు
జలజలా కన్నీరు - వొలకబోస్తున్నావ ॥విల॥

ఎదురుగుండా నిల్చి - ఇదిగో నా గుండెయని
సైమన్ కమీషనుకు - జవాబిచ్చిన కొడుకు
పీరాది వీరుడని - పేరుగాంచిన కొడుకు
ఈనాటి కియ్యయ్యో - ఇట్లాయె ననుచింత ॥విల॥

చిన్నోళ్ళ పెద్దోళ్ళ - చెరిరెండు ఛీ కొట్టి
అందరిని కలుపుకొని - ముందుగా నిలుచుండి
ఈ దళము లాగగల - ధీరుడీ తీరుగా
తమ్ము కుట్రలపైకి - దండెత్తుటను జూచి ॥విల॥

పాలకుడుగా వచ్చి - పరితపించుచు నున్న
కూలి, రైతులకింత - కూడు, గుడ్డను యిచ్చి
కాపాడు ననుకొన్న - కాల్చి చంపుచునున్న
ఆంధ్రకేసరి ఎంత - అన్యాయ మాయెనని ॥విల॥

స్వాతంత్ర్య యుద్ధమున - చావునకు తెగియించి
పోరాడు తమ్ములను - కోరాడుటేగాని
తాతకిచ్చిన బొచ్చె - తలపైపు నుండునని
గ్రహింప లేదాయె - ఘనుడైన కొడుకంటు ॥విల॥

కన్నీరు విడువకింక - మమ్ముగన్న తల్లిరో
పెదదారి బిడ్డ సోదరులను దారికీడ్వగా
ఈ జమీందార్ల పెత్తనాన్ని కూలద్రోయగా
మన కొంపగూల్చు శత్రువులను తరిమివేయగా
విజయమైన స్వతంత్రంబు తెచ్చి పేరునిల్పగా
పోరాడెద మమ్మా - పోరాడెదమమ్మా.

నిర్బంధ విధానంపట్ల ఆంధ్ర ప్రముఖుల నిరసన

బెజవాడ, జనవరి 28

[illegible]

గోకరాజు వెంకయ్యగారి ఖండన

భీమవరం, జనవరి 26

[illegible]

తూర్పుగోదావరి

రైతునాయకుని ఖండన

అంతర్వేదిపాలెం, జనవరి 26

[illegible]

కాంగ్రెసులో ప్రజాతంత్ర పద్ధతులు ఏమౌతున్నట్లు?

కాంగ్రెసులో ప్రత్యేక పార్టీ ఉండరాదట!

నిబంధనావళి ఉపసంఘ సూచన

ఢిల్లీ, జనవరి 28

కాంగ్రెసులో ప్రత్యేకపార్టీ ఉండరాదంటూ, జనవరి 30 వ తేదీన సమావేశం కానున్న కాంగ్రెసు నిబంధనావళి ఉపసంఘం తయారుచేసిన చిత్తు చట్టంలో సిద్ధముంచారు.

మీరట్ కాంగ్రెస్ ఈ చిత్తు నిబంధనావళిని తయారు చేయడానికి ఒక ఉపసంఘం వేసింది. కర్నాట కాంగ్రెస్ నాయకుడు దివాకర్ ఈ చిత్తు నిబంధనలను తయారుచేశారు. 30 వ తేదీన సమావేశం కానున్న ఉపసంఘం ఈ నిబంధనావళిని అంగీకరించితే, తర్వాత ఎ. ఐ. సి. సి. లో చర్చకు పెట్టబడుతుంది.

ఇప్పుడు క్రొత్తగా కాంగ్రెసు నిబంధనావళిలో సూచించిన మార్పులివి—

కాంగ్రెసులో ప్రత్యేక పార్టీలుండరాదు

(1) సంఘటితమైనపార్టీలుగాని, ప్రత్యేక నిబంధనావళి, సభ్యత్వంగల పార్టీలుగాని కాంగ్రెసులో ఉండరాదు. కాంగ్రెసులో వేరే పార్టీగావుంటే, దానిపేరును అది ఉపయోగించరాదు. (2) పాల్గొనాల సభ్యుల అర్హత పరిస్థితులకోసమే. వారు స్థానిక కాంగ్రెసు కమిటీ సెన్సుకొన్నారు. అతడు ఏ ఇతర కాంగ్రెసు ఎన్నికలలోను పాల్గొనడానికి అనర్హుడు. (3) ఖద్దరు ధరించడం, అస్పృశ్యత పాటించకుండా వుండటం మొదలయిన ప్రత్యేక నిబంధనలను పరిశీలించే వారిని 'యాక్టివ్' సభ్యులుగా పరిగణిస్తారు. అలాంటి సభ్యులే కాంగ్రెస్ ఎన్నికలలో పాల్గొనడానికి అర్హులు. (4) కాంగ్రెస్ 'వర్కర్స్' అని నిర్ధారింపబడిన వారికే ఎన్నికలలో పోటీ చేయడానికి అర్హతవుంటుంది. (5) ఎన్నికలు 3 ఏండ్లకొకసారి జరుగుతాయి. కాంగ్రెస్‌మహాసభా సమావేశాలుకూడ 3 ఏండ్లకొకసారి జరుగుతాయి. (6) ప్రస్తుతమున్న ఎ. ఐ. సి. సి. సభ్యుల సంఖ్య 400 లలో మరొక పాతికవంతు పెరుగుతుంది. అంటే 500 మంది సభ్యులుంటారు. (7) అన్ని రాష్ట్రాలకు, అన్ని రకాలవారికి తగు ప్రాతినిధ్యం ఈయడానికిగాను ఇప్పటివలె 15 మంది గాక 21 మంది వర్కింగ్ కమిటీ సభ్యులుంటారు. (8) సంస్థానాలలో కాంగ్రెసు నియోజక స్థానా లేర్పడరాదు. కాంగ్రెసు ఎన్నికలలో సంస్థానాలకు 'కోటా' వుండదు. ఇది హరిపుర కాంగ్రెసు తీర్మానం అనుసరించే చేయబడిందట.

ఫ్రెంచిమంత్రివర్గంపట్ల విశ్వాస తీర్మానం

పారిస్, జనవరి 28

ఈ వేళ ఫ్రెంచి శాసనసభలో ప్రభుత్వ వ్యతిరేకులు రెమోడియర్ మంత్రివర్గంపై విశ్వాసరాహిత్య తీర్మానం పెట్టారు. 543:47 వోట్లతో అది వోడిపోయింది.

తరువాత ఈమంత్రివర్గంపట్ల విశ్వాసాన్ని తెలుపుతూ తీర్మానం పెట్టబడింది 543:18 వోట్లతో అది నెగ్గింది.

ఫ్రెంచి ప్రభుత్వం స్థిరంగా ఉండడానికి ఇలా విశ్వాస తీర్మానం నెగ్గడం అవసరం.

పోలెండు ఎన్నిక తేదీ ఫలితాలు

వార్సా, జనవరి 28

మొన్న జరిగిన పోలెండు ఎన్నికల తేదీ ఫలితాలు అధికారరీత్యా ఈవేళ ప్రకటింపబడ్డాయి.

శాసన సభలోని మొత్తం 444 స్థానాల్లో ప్రజాపక్ష సంఘటన (కమ్యూనిస్టు, సోషలిస్టు మొదలయిన నాలుగు ప్రభుత్వ పక్షాల ఐక్య సంస్థ) కు 384 స్థానాలు వచ్చాయి. పరాయి సామ్రాజ్యవాదుల తొత్తూ, అభివృద్ధి నిరోధకుడూ అయిన మికొలాజిక్ పార్టీకి 28 స్థానాలు వచ్చాయి. కాథలిక్కు పార్టీకి 12, పోటీ రైతుపార్టీకి 7, ఇండిపెండెంటు కాథలిక్కులకు మూడు స్థానాలు వచ్చాయి.

లోగడ ప్రకటించబడిన అనధికార వార్తల్లో ప్రజాపక్ష సంఘటనకు 383 స్థానాలనీ, కాథలిక్కు పార్టీకి 17, పోటీ రైతు పార్టీకి 13 స్థానాలనీ ప్రకటించబడింది.

అమెరికా సేనలు వెంటనే చైనానుండి పోవాలి

షాంఘై, జనవరి 28

ఈవేళ 1500 మంది విద్యార్థులు అమెరికా వ్యతిరేక ప్రదర్శనను జరిపారు. 1932 లో ప్రారంభమైన చైనా - జపాను యుద్ధ వార్షికదిన సందర్భంలో ఈ ప్రదర్శనం జరిగింది.

"ఎన్నో కష్టనష్టాలకోర్చి, ఇంతకాలం జపాన్ను ప్రతిఘటించి చైనా పోరాడింది. చివరకు సాధించిన విజయ ఫలితాలను, స్వాతంత్ర్యాన్ని చైనా ప్రజలకు దక్కనీయకుండా చేయడానికి అమెరికా కుట్రలు పన్నుతూంది," అని యీ ప్రదర్శనానంతరం జరిగిన సభలో తీర్మానం చేశారు.

జపాను ఫాసిస్టులను అమెరికావారు బాగా బలపరుస్తున్నారని ఈ తీర్మానం వెల్లడి చేసింది. చైనానుంచి అమెరికా సేనలు వెంటనే వెళ్ళిపోవాలని ఖచ్చితంగాకోరింది.

కమ్యూనిస్టు విజయాలు

నైరుతిషాన్సి రాష్ట్ర రాజధాని అయిన తాయియువాన్ నగరాన్ని కమ్యూనిస్టుసేన వశపరచుకుంది. ఆ నగరంకోసం జరిగిన యుద్ధంలో నాలుగువేల కొమింటాంగు సైనికులు ఖైదీలయారు.

కియాంగ్సు, షాంటుంగ్ రాష్ట్రాల సరిహద్దు వద్ద తీవ్ర యుద్ధసన్నాహాలు జరుగుతున్నాయని కొమింటాంగు ప్రభుత్వవర్గాలంటున్నాయి. అక్కడి నూతన కమ్యూనిస్టు నాలుగవ సైన్యాన్ని ఎదుర్కోడానికి కొమింటాంగు ప్రభుత్వ మిలిటరీశాఖ నాయకుడు జనరల్ చెన్‌చాంగ్ స్వయంగా వెళ్లాడట.

1936 ఒడంబడికను రద్దు చేయాలి

మిత్రరాజ్యసమితికి ఈజిప్టు పంపే విజ్ఞప్తి

కైరో, జనవరి 28

ఈజిప్టు స్వాతంత్ర్యాన్ని నామమాత్రం చేస్తూ 1936 లో బ్రిటన్ రుద్దిన ఒడంబడికను రద్దు చేయవలెనందని మిత్రరాజ్యసమితిని కోర నిశ్చయించామని ఈజిప్టు ప్రధాని నొక్రాషీపాషా ఈవేళ ప్రకటించారు.

బ్రిటన్ ఈజిప్టుల మధ్య ఇప్పటి సంప్రతింపులు భగ్నమయాయి కాబట్టి, 1936 ఒడంబడిక ననుసరించి ఇకముందు ఈజిప్టు వల్ల ప్రవర్తిస్తాము అని నిన్న ప్రకటించారు.

బ్రిటిష్ తెల్లకాగితంతో బర్మాప్రజలు తృప్తిపడలేదు

వివిధపార్టీల మనోభావాలు

లండన్, జనవరి 28

రాత్రి ప్రకటించబడిన బ్రిటిష్ వైట్ పేపరులోని నిర్ణయాల మీదల అసంతృప్తి ప్రకటించి సంతకము పెట్టడానికి నిరాకరించిన యూసా ఈ విధంగాచెప్పారు.

"మేమిక్కడకు బర్మా స్వాతంత్ర్యాన్ని గురించి చర్చించడానికై వచ్చాము. వచ్చిన వెంటనే మాప్రతినిధులందరమూఏకగ్రీవంగా సమ్మతించిన విషయాలను మెమొరాండం రూపంలో బ్రిటిష్ ప్రభుత్వానికి అందచేసాము. మా కోరికలివి :—

(1) ఒక్క ఏడాదిలోపల బర్మా కు స్వాతంత్ర్యం ఇవ్వాలి.

(2) సరాసరి ఎన్నికలద్వారా రాజ్యాంగ సభకు ఎన్నికలు జరగాలి.

(3) మంత్రివర్గపు హోదాతో, సర్వాధికారాలతో తాత్కాలిక ప్రభుత్వాన్ని ఏర్పరచాలి.

(4) దేశరక్షణ, విదేశాంగశాఖలను బర్మా మంత్రుల చేతులలో పెట్టాలి.

(5) మంత్రివర్గంలోకి సరిహద్దు ప్రజల ప్రతినిధినిచేర్చి, ఆ ప్రాంతాలను మంత్రివర్గం ఆధీనంలోకి తేవాలి.

(6) ఆర్థిక స్వాతంత్ర్యం కావాలి.

" ఇంకా మరికొన్ని కోరికలువున్నా అవి అంత ముఖ్యమైనవి కావు.

"వీనిలో రాజ్యాంగ సభకు ఎన్నికలనేదొక్కటేకొన్నిమినహాయింపులతో 1935 చట్టాన్ని అనుసరించి జరిపేటందుకు అంగీకరించారు. పైగా రాజ్యాంగసభ తయారుచేసిన రాజ్యాంగం బ్రిటిష్ పార్లమెంటు అనుమతి పొందాలట. ఏడాదిలోపున స్వతంత్రం కావాలన్నమాటకు సమాధానమే లేదు.

"మంత్రులకు దేశీయ, విదేశీయశాఖలివ్వాలంటే చట్టంప్రకారం ఇప్పుడేమీ చేయడానికి లేదట.

"ఇది బర్మా ప్రజల కోరికలను తీర్చడం లేదు"

వైట్‌పేపరుమీద సంతకంపెట్ట నిరాకరించిన మరొక రాయబారవర్గసభ్యుడు థాకిన్ ఇల్లా అన్నాడు :

"బర్మా ప్రజల ఆశలను ఇది వమ్ము చేస్తూంది. అన్నింటికన్నా ప్రధానమైనది రాజ్యాంగసభ. అసభ తయారుచేసిన రాజ్యాంగం బ్రిటిష్ పార్లమెంటు ఆమోదించాలట.

ఏవో కొన్ని పత్రికలు మినహాగా బర్మా పత్రికలు అన్నీ బ్రిటిష్ - బర్మా ప్రతినిధుల చర్చల ఫలితాలపై అసంతృప్తిని ప్రకటిస్తున్నాయి.

సమ్మెదారుల పక్షపాతేషమును, రేషను, సంపదు మిల్లులను ఇతరప్రదేశాలంతా పికెట్ చేస్తున్నారు.

పరిస్థితులు అంతకంతకు విషమిస్తున్నాయి.

అంటీ ఫాసిస్టులీగ్ నాయకుని భ్రమ

అంటీఫాసిస్టులీగ్ తాత్కాలికోపాధ్యక్షుడు థాకిన్‌నూ చర్చ ఫలితాలపై ఏవిధమైన వ్యాఖ్యానంచేయ నిరాకరించారు.

"వివరంగా తెలుసుకుంటేనే తప్ప ఏమీ చెప్పను. మా నాయకులు తిరిగి వచ్చినాకనే మా భావి కార్యక్రమం నిర్ణయించుకుంటాం"

దోబామాపార్టీ నాయకు లొకరు ఇల్లా చెప్పారు:

"భారతదేశంలోవున్నమాదిరి తాత్కాలిక ప్రభుత్వం మాకక్కరలేదు"

బర్మా ప్రజోద్యమం తీవ్రరూపం ధరిస్తోంది

రంగూన్, జనవరి 28

ఈనాడు ఒక్కరంగూన్‌నగరంలో 25000 మందికి పైగా కార్మికులు సమ్మెచేస్తున్నారు. ఓడరేవు పనివారు, కలప అడితీల పనివారు, ఎలక్ట్రిక్ ట్రాంవే సప్లయి పనివారు కూడా సమ్మెలోచేరారు. హాస్పిటల్సులో కూడా ఎలక్ట్రిక్ దీపాల సప్లయి నిలిచిపోయింది.

వరంగలు కోటలో ప్రత్యేక పోలీసు నియామకం

ప్రతినెలా 5000 రూపాయలు సాముదాయక జరిమానా

వరంగల్, జనవరి 27

5 మాసాలకు పూర్వం వరంగలుకోటలో కొందరు ముస్లిం గూండాలు స్టేటుకాంగ్రెసు కార్యకర్త శ్రీ మొగలయ్య గారిని హత్య చేశారు. ఆ తర్వాత అక్కడ హిందూముస్లిం వైషమ్యాలు తలచూపాయి. వెంటనే ప్రజలు ఐకమత్యంతో పనిచేసి, కొద్దిరోజుల్లోనే ఆ వైషమ్యాలను తొలగించారు. కాని, నైజాం ప్రభుత్వం వాటిని అవకాశంగా తీసుకొని అక్కడ పోలీసు రాజ్యాన్ని స్థాపించింది. సభలు, ఊరేగింపులు మొదలైన వేవీచేయవద్దని 145 (144) సెక్షన్ను ప్రయోగించింది. ఇటీవలనే ఇంకొక ఆరుమాసాలవరకు దీనిని పొడిగించింది. ఇప్పుడు అక్కడ శాంతి రక్షణకొరకంటూ ప్రత్యేక పోలీసు దళాన్ని ఉంచి, దాని ఖర్చుల నెలకు 5 వేల రూపాయల చొప్పున గ్రామ ప్రజలే భరించాలని ప్రభుత్వం ప్రకటించింది. ఇది ఒక పెద్ద పట్టణంగాదు. చిన్న గ్రామమాత్రమే.

అక్రమంగా ఇంతపెద్ద భారాన్ని తమపై పెట్టినందుకు గ్రామ ప్రజలంతా - హిందువులు ముస్లింలు చాల ఆందోళన చెందుతున్నారు.

జైల్లో ఔరంగాబాద్ కార్మికనాయకుల నిరసన దీక్ష

ఔరంగాబాద్, జనవరి 28

హైదరాబాదు సంస్థానంలో మొట్టమొదటి సర్వసాధారణ సమ్మె ఇటీవల ప్రారంభమయిన బట్టలమిల్లు కార్మికుల సమ్మె. దీని సందర్భంలో ఔరంగాబాదులోని 2400 మంది బట్టలమిల్లు కార్మికులుకూడ 70 రోజులుగా సమ్మె పోరాటం సాగిస్తున్నారు.

ఔరంగాబాదు కార్మిక నాయకులయిన కామ్రేడ్ మక్దూం (బట్టలమిల్లు కార్మిక సంఘాధ్యక్షుడు)ను, కామ్రేడ్ ఇత్తెకారను సమ్మె ప్రారంభంకాక పూర్వమే అరెస్టు చేశారు. వీరిపై యితర కార్మికనాయకులనూ జైల్లో నానా యిబ్బందుల పాల్జేస్తున్నారు. దీనిని ఖండిస్తూ, కార్మికుల కోర్కెలను న్యాయంగా పరిష్కరించాలని కోరుతూ వీరిద్దరూ సుమారు 15 రోజులనుండి నిరసన దీక్ష బూనారు.

నావికుల తిరుగుబాటు దినోత్సవం

పాట్నా: జనవరి 28

రాయల్ ఇండియన్‌నేవీ తిరుగుబాటుదారుల కేంద్రసంఘం ప్రజలకు ఈ క్రింది విజ్ఞప్తి చేస్తోంది.

"ఫిబ్రవరి 21 మొదలు 24 వరకూ రాయల్ ఇండియన్‌నేవీ తిరుగుబాటు జ్ఞాపక దినోత్సవం గావించ వలసిందిగా విజ్ఞప్తి గావిస్తున్నది. ఆ తిరుగుబాటు సందర్భంలో డిశ్చార్జి చేయబడినవారూ, విడుదల చేయబడ్డవారూ ఈదినోత్సవ సందర్భంలో బీహారు కేంద్రసంఘంతో సంప్రదించాలి.

మధురలో సమ్మె

మధుర, జనవరి, 28

మధురలోని మహాలక్ష్మి మిల్లుకార్మికులు నేటినుండి సమ్మె ప్రారంభించారు. తాత్కాలిక సహాయం తమకు ఇవ్వాలనీ, పనులనుంచి తొలగించిన 5 గురు కార్మికులను తిరిగి పనులలోకి తీసుకోవాలని వారికోరిక.

(మొదటిపేజీ తరువాయి)

ఢిల్లీ (అఖిలపక్ష యువజన కాంగ్రెసు ప్రెసిడెంటు) వాకాడ పెదపయిడయ్య (భీమవరం తాలూకా కాంగ్రెసుకమిటీ సభ్యులు) కమ్యూనిస్టునాయకుల అరెస్టులనువిరసిస్తూ ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు :

మన రాష్ట్రములో ప్రజామంత్రివర్గం వుండగా శాంతిరక్షణ పేరుతో, ఆర్డినెన్సులు పెట్టి, దేశముకొరకు స్వాతంత్ర్యము కోరే ఒక పార్టీ అయిన కమ్యూనిస్టుపార్టీని, ఆఫీసులను, పత్రికా ఆఫీసులను సోదాలుచేయుట, అరెస్టుచేయుట మొదలగునవి ప్రజా ప్రభుత్వముయొక్క విధానము కాదు. త్వరలో అంతిమ పోరాటము ప్రకటించే ఈ సమయములో, బ్రిటిష్ ప్రభుత్వముయొక్క మాయలోపడి, పోరాటానికి ముందుకువచ్చే పార్టీలపై, నాయకులపై ఇంతకుముందు బ్రిటిష్ ప్రభుత్వము పశుత్వముతో చేసిన దమనకాండ విధానాన్ని నిరసించిన మనము ఆ పద్ధతినే పై పార్టీలపై ఉపయోగించడము ప్రజామంత్రివర్గమునకు సిగ్గుచేటు.

మీ ఆకలిమంటలు చల్లారాలంటే మీఓటు మా (కాంగ్రెసు) కు యివ్వండి, అని ప్రచారము చేసి ప్రజలచే ఎన్నుకోబడి పరిపాలనాధికారములోకి వచ్చిన మిమ్ములను, మా ఆకలిబాధలు తీర్చమని కోరితే, వారి బాధలను సహించలేక, వారికి తోడ్పడే ఇతర పార్టీలను మీరు అరెస్టుచేయుట కాంగ్రెసు మూల మాత్రమునకు, మీ మంత్రివర్గము యొక్క విధానము కళంకము.

స్వాతంత్ర్యము కోరే దేశభక్తులను మేము కోరేదేమనగా, ఈ నాడు మన రాష్ట్రములో జరుగుచున్న సోదర పార్టీలపై ఈ అక్రమ చర్యలను నిరసించుతూ, మీటింగులు పెట్టి వెంటనే అరెస్టుచేసిన ప్రతి దేశభక్తుని, వారి కార్యాలను బేషరతుగా విడిపించమని కోరుతూ ప్రభుత్వానికి తీర్మానాలు, టెలిగ్రాములు పంపి తమ కర్తవ్యమును నెరవేర్చుకో వల్సిన బాధ్యత మన ప్రజలపై ఉన్నదని మనవి చేయుచున్నాము.

కార్మిక సంస్థల నిరసన

బెజవాడ, జనవరి 29

మద్రాసు ప్రభుత్వం యీ నెల 28 వ తేదీన ప్రజారక్షణ చట్టమను పేరుతో క్రొత్త చట్టాన్ని ప్రకటించింది. యీ ఆర్డినెన్సువల్ల ప్రజల పౌరసత్వహక్కులను అణచుటకు, వారంట్లు లేకుండా సోదాలు, అరెస్టులు, డిటెయిన్‌చేయుట మొదలగు అనవసరమైన అధికారాలు పోలీసులకు యివ్వబడినది.

కాన యీ ఆర్డినెన్సును వెంటనే ఉపసంహరించుకోవాలని, పౌరసత్వ హక్కులను నిలబెట్టాలని, కాంగ్రెసు సాంప్రదాయాలకు విరుద్ధమైనదని, అరెస్టుచేసిన నాయకులను విడుదలచేయాలని తాత్కాలిక ప్రభుత్వ ఉపాధ్యక్షులైన జవహర్‌లాల్ నెహ్రూ, హోంశాఖామంత్రి వల్లభాయిపటేల్, మద్రాసు ప్రధానామాత్యులు శ్రీ టంగుటూరి ప్రకాశం గారిని కోరుతూ యీ క్రింద ఉదహరించబడిన కార్మిక సంస్థలు, ప్రజాసంస్థలు తంతులు యిచ్చినారు.

(1) ప్రెస్‌వర్కర్సు యూనియన్

(2) ఆంధ్రరాష్ట్ర ప్రెస్‌వర్కర్సు యూనియన్.

(3) యం. యస్. యం. రైల్వేవర్కర్సు యూనియన్.

(4) ఫ్యాక్టరీ వర్కర్సుయూనియన్.

(5) పి. డబ్ల్యు. డి. వర్కర్సు యూనియన్.

(6) సిటీ స్టూడెంట్సు ఫెడరేషన్.

(7) సిటీ మహిళాసంఘం.

(8) ఆంధ్ర మహిళాసంఘం.

(9) తోళ్ళ కార్మికుల సంఘం.

(10) సూర్యారావుపేట యువజన సంఘం.

(11) కార్మికవిద్యాలయం.

(12) మల్లికార్జునపేట యువజనసంఘం.

(13) టావర్‌పేట యువజనసంఘం.

(14) సిటీ ట్రేడ్‌యూనియన్ కౌన్సిల్.

(15) జోషీనగర్ యువజనసంఘం.

(16) గవర్నరుపేట యువజనసంఘం.

(17) మరడాని అప్పారావు.

(18) మొగల్‌రాజపురం రైతుసంఘం.

(ఇతరజిల్లాల వార్తలు 4, 5 పేజీలలో)

Edited, Printed & Published by Katragadda Rajagopala rao at the Prajasakti Press, Moghalrajapuram, Berwada. Consulting Editor: M. Chandrasekhara Rao

END OF ISSUE